Happy Ugadi

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

మార్చి, 2023 సంపుటి 12 , సంచిక 10

www.namastenri.net





చికాగోలో “తానా” తరంగం.. తెలుగు ఆడపడుచుల “ఉమెన్స్ డే' పండగ వైభవం 8వ పేజీలో...



అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో వివేక్, నిక్కీ హేలీ 7వ పేజీలో...



ఎన్టీఆర్ చిత్రంలో జాన్వీకపూర్ 12వ పేజీలో...




హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన బయో ఏషియా సదస్సు 6వ పేజీలో...



ఎపికి పెట్టుబడుల వెల్లువ...విజయవంతమైన పెట్టుబడుల సదస్సు 5వ పేజీలో...



రవితేజ చిత్రంలో హీరోయిన్‌లు 11వ పేజీలో...


Projects by
RIDDHI BUILDERS & DEVELOPERS
RIDDHI BUILDER & DEVELOPERS
TS RERA
NO: P02400003563
Makes Your Life Memorable Choose Your
4bhk Premium Villas
@ Tukkuguda (Near Airport)
RIDDHI'S LAXMAN COUNTY
Model Villa Available to Explore
3652 to 4635 sq.ft
Fully Equipped Club House | Plot Size ranges from 262 TO 331 SQ.YDS
www.riddhibuilders.in
CALL: +91 9044280442 / 9696961141
RIDDHI'S PRAMUKH ELEGANCE
Sizes (sft)
2 BHK: 1100 – 1230 | 3 BHK: 1510 – 2590 | 4 BHK: 2910 – 3150
Suchitra, Kompally
Premium Lifestyle: 2,3, & 4 BHK, Luxury Flat's (1195 to 3150 sft) with World Class Amenities
2.65 Acers | 3 Towers | 144 Flats | Cellar+G+9 Floor | ClubHouse Spread over 11480 Sq Ft | 55% Green Space
www.riddhibuilders.in
CALL: 9696962349 / 8181813989
Follow us on:

# ఈశాన్య రాష్ట్రాల్లో కమలం హవా



త్రిపుర, నాగాలాండ్, మేఘాలయా శాసనసభ ఎన్నికల ఫలితాల్లో ఊహించని విధంగా భారతీయ జనతా పార్టీ ఆధిక్యాన్ని చాటింది. 'మిషన్ నార్త్ఈస్ట్' పేరిట ఈశాన్య రాష్ట్రాల్లో జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీ–య జనతా పార్టీకి ఈ రాష్ట్రాల ఫలితాలు ఉత్సాహాన్ని అందించాయి.

త్రిపురలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ దక్కింది. 60 స్థానాలకు గాను సొంతంగా 32 స్థానాలు గెలుకొని, ఒక్కే ఒక్క స్థానంలో నెగ్గిన మిత్రపక్షం ఐపీఎఫ్‌టీతో కలిసి వరుసగా రెండోసారి ప్రభుతాన్ని ఏర్పాటు చేస్తోంది.

నాగాలాండ్‌లో 60 అసెంబ్లీ స్థానాలుండగా, నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ)–బీజేపీ కూటమి 37 స్థానాల్లో పాగా వేసింది. ఎన్‌డీపీపీకి 25, బీజేపీకి 12 సీట్లు లభించాయి. రెండు పార్టీలు కలిసి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. 60 స్థానాలున్న మేఘాలయాలో ఒంటరిగా పోటీకి దిగి, కేవలం 2 సీట్లే గెలుచుకున్న బీజేపీ కింగ్‌మేకర్‌గా అవతరిస్తుండడం గమనార్హం. 26 సీట్లలో నెగ్గిన అధికార నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) బీజేపీ మద్దతుతో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ప్రభుత్వంలో బీజేపీ మళ్లీ జూనియర్ భాగస్వామిగా చేరినా ఆశ్చర్యం లేదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. మ–రోవైపు ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. నాగాలాండ్‌లో 5, త్రిపురలో 3 సీట్లు గెలుచుకున్న ఆ పార్టీ మేఘాలయాలో సున్నా చుట్టేసింది. త్రిపురలో కొత్త పార్టీ తిప్రా మోథా ఏకంగా 13 సీట్లు తన ఖాతాలో వేసుకుంది. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మేఘాలయా, నాగాలాండ్, త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆయన స్పందించారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ పనితీరు పట్ల కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. బీజేపీ గెలుపునకు గాను క్రెడిట్ మొత్తం 'త్రివేణి'కే ఇవ్వాలన్నారు. బీజేపీ ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పనులు, ఆయా ప్రభుత్వాల పని సంస్కృతి, పార్టీ కార్యకర్తల అంకితభావం వల్లే విజయాలు లభిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈశాన్య ప్రాంతం ఢిల్లీకి, దిల్(హృదయం)కి ఎక్కువ దూరంలో లేదన్న సంగతి ఈ ఫలితాలను బట్టి తెలుస్తోందన్నారు. త్రిపుర, నాగాలాండ్‌లో బీజేపీ కూటమి మళ్లీ అధికారం దక్కించుకోవడం పార్టీ కార్యకర్తలందరికీ గర్వకారణమని మోదీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. మర్ జా మోదీ(చనిపో మోదీ) అని ప్రతిపక్షాలు కోరుకుంటున్నాయని, ప్రజలు మాత్రం మత్ జా మోదీ(వెళ్లొద్దు మోదీ) అని నినదిస్తున్నారని ప్రధాని స్పష్టం చేశారు.

**చరిత్ర సృష్టించిన మహిళా ఎమ్మెల్యేలు**









60 ఏళ్ల నాగాలాండ్ చరిత్రలో తొలిసారిగా ఇద్దరు మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అధికార ఎన్‌డీపీపీ టికెట్‌పై పశ్చిమ అంగామీ స్థానం నుంచి హెకాని జకాలు, దిమాపూర్ 3 స్థానం నుంచి సల్‌హౌటనో క్రుసె విజయం సాధించారు. వారిద్దరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఓడించడం విశేషం.

కాగా త్రిపుర ముఖ్యమంత్రిగా బిజెపి సీనియర్ నాయకుడు మాణిక్ సాహా వరుసగా రెండోసారి ప్రమాణం స్వీకారం చేశారు. గవర్నర్ ఎస్ఎన్ ఆర్యా రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా ఆయనతో ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అగర్తలాలో జరిగిన సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి చీఫ్ జేపీ నడ్డా హాజరయ్యారు. వాళ్లతో పాటు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, అరుణాచల్ ముఖ్యమంత్రి పెమా ఖండా, మణిపూర్ సీఎం ఎన్ బీరెన్, సిక్కిం సీఎం పీఎస్



తమంగ్ కూడా హాజరయ్యారు. మాణిక్ సాహా.. పోయినసారి ఉన్న మంత్రులు రతన్ లాల్ నాథ్, ప్రణజిత్ సింఘా రాయ్, శంతన చక్మా, సుశాంత చౌదరిలను ఈసారి కూడా కొనసాగించారు. వాళ్లతోపాటు ముగ్గురు కొత్త మంత్రులకు ఛాన్స్ దక్కింది. బిప్లబ్ దేబ్‌కు సన్నిహితుడైన టింకు రాయ్, షెడ్యూల్డ్ తెగల మోర్చా చీఫ్ బికాష్ దేబ్బర్మ, సుధాన్షు దాస్ లకు మంత్రివర్గంలో స్థానం దక్కింది. బిజెపి మిత్రపక్షమైన ఇండిజినస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ) పార్టీ నుంచి ఒకరికి మంత్రి పదవి లభించింది. ఆ పార్టీ నుంచి సుక్లా చరణ్ నోటియా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

మేఘాలయ ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ అధినేత కాన్రాడ్ సంగ్మా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఫఘు చౌహాన్ సంగ్మా చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. కన్రాడ్ సంగ్మా వరుసగా రెండోసారి సీఎం పీఠాన్ని అధిష్టించారు. మేఘాలయలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన నేషనల్ పీపుల్స్ పార్టీ, యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ , బిజెపి , హిల్ స్టేట్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, ఇండిపెండెంట్‌లతో కలిసి ఎన్‌పీపీ కూటమిని ఏర్పాటు చేసింది. ఈ కూటమికి మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ 2.0' గా నామకరణం చేశారు. మొత్తం 60 స్థానాలున్న మేఘాలయ అసెంబ్లీలో కూటమి సభ్యుల బలం 45గా ఉంది. మేఘాలయలో మొత్తం 60స్థానాలుకు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

నమస్తే NRI .నెట్
World Digital News Portal For NRI Telugus

# తెలంగాణలో నాయకుల యాత్రలు...విజయం ఎవరికో?



తెలంగాణలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఓడించి, తాము అధికారం చేపట్టాలన్న ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ, బిజెపి, వైఎస్ఆర్ షర్మిల పార్టీ యాత్రలను చేపట్టాయి. ఈ యాత్రలకు ప్రజా స్పందన కనిపిస్తోంది.



ముఖ్యంగా విపక్ష కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి చేస్తున్న యాత్రకు కాంగ్రెస్ కార్యకర్తల నుంచి మంచి మద్దతు లభిస్తోంది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసిరాకున్నా రేవంత్ రెడ్డి ఒంటిచేత్తో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన చేపట్టిన యాత్రకు ప్రజల్లో కూడా విశేష ఆదరణ కనిపిస్తోంది. దానికితోడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రజల్లో కాంగ్రెస్‌వైపు చూసేలా చేస్తోంది. టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో ఢీ అంటే ఢీ అనేలా వ్యవహరిస్తున్న నేతలు, ఆయనతో విభేదించే నేతలు కొందరు పాదయాత్ర విషయంలో తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని భావిస్తున్నారు. దాంతో ఎవరికివారు పాదయాత్రలను తమ తమ ప్రాంతాల్లో మొదలెడుతున్నారు. ఏఐసీసీ ప్రోగ్రామ్స్ అమలు కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ పోరుయాత్ర పేరిట మరో పాదయాత్ర కొనసాగుతోంది. ఆయనకు తోడుగా ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సీనియర్ల ఆధ్వర్యంలో యాత్రను ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు సీనియర్లు యాత్రలు ప్రారంభించే ఛాన్స్ స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఆ జిల్లాలో ఆయన మరికొంత మంది సీనియర్లను కలుపుకొని పాదయాత్ర చేస్తే పార్టీకి మేలు జరుగుతుందని రేవంత్ రెడ్డి వ్యతిరేకవర్గం వాదిస్తోంది. నల్లగొండలో మొదలుపెట్టి రంగారెడ్డిని టచ్ చేస్తూ.. హైదరాబాద్ వరకు పాదయాత్ర చేయాలనేది పార్టీలో సీనియర్ల నిర్ణయంగా కనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మంలో భట్టి విక్రమార్క నేతృత్వంలో పాదయాత్రను మొదలుపెట్టి.. ఆ జిల్లాలోని ఇతర నేతలను భాగస్వామ్యం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సీనియర్ నేతలు కూడా ఒక తాటిపై తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. అన్ని జిల్లాల్లో సీనియర్లు అధ్వర్యంలో పాదయాత్రలు జరగాలని కేడర్ ఒత్తిడి తెస్తున్నట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

బీజేపీ నాయకుడు బండి సంజయ్ కూడా ఇప్పటికే పాదయాత్రను విడతల వారీగా చేపట్టి పూర్తి చేస్తున్నారు. బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా తెలంగాణకు ఒక కొత్త నాయకుడిని పరిచయం చేయాలనుకొని ఆయనకు పార్టీ బాధ్యతలు ఇచ్చింది. సంజయ్ ఘాటు విమర్శలు,



ఆయన తెలంగాణ యాస, భాషలు ఆ మేరకు గ్రామీణులను, యువతను ఆకట్టుకున్నది. కేసీఆర్ పాలనపై సంజయ్ చేస్తున్న విమర్శలు పల్లెల దాకా వెళుతున్నాయి. బీజేపీని తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా నిలపడంలో అవి ఉపకరిస్తున్నాయి కూడా. అలాగే, కేసీఆర్? ప్రభుత్వ అవినీతిపై సంజయ్ తీవ్ర విమర్శలు చేస్తూ వచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీయే ఆ అవినీతిని బయట పెట్టగలుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడేలా చేస్తున్నారు.

మరోవైపు వైఎస్ షర్మిల అధికార పార్టీ అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలపై ఘాటు



విమర్శలు చేస్తూ పాదయాత్రలు చేస్తున్నారు. ఏ ప్రాంతానికి వెళితే ఆ ప్రాంత సమస్యలపైనే స్పందిస్తుండటం, అక్కడి స్థానిక నేతల అవినీతిపై బహిరంగంగా నిలదీస్తుండటం మిగతా వారి పాదయాత్రల కంటే కొంత భిన్న వైఖరి వల్ల ఆమె ప్రసంగాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారు.

# ఎపికి పెట్టుబడుల వెల్లువ...విజయవంతమైన పెట్టుబడుల సదస్సు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ సూపర్ సక్సెస్ అయింది. అంచనాలకు మించి దేశ విదేశాల నుండి పారిశ్రామిక వేత్తలు తరలిరావడం జగన్ సర్కార్ ఆశయాలకు అనుగుణంగా పెట్టుబడులను ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం కూడా దాదాపుగా నెరవేరినట్లయింది. రెండు రోజులపాటు విశాఖ వేదికగా జరిగిన సదస్సులో తొలి రోజే భారీ పెట్టుబడులు వచ్చాయి. రెండవరోజు మరిన్ని పెట్టుబడులు వచ్చాయి. ఒప్పందాలు కూడా పూర్తికావడంతో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భారీ పరిశ్రమలు అందుబాటులోకి రాబోతున్నాయి. దీంతో సీఎం జగన్‌తోపాటు ప్రభుత్వ పెద్దల్లో కూడా రెట్టించిన ఉత్సాహం కనిపించింది. సదస్సుకు ముందు ప్రభుత్వం అంచనావేసిన విధంగా పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ముందుకు రావడంతో సమ్మిట్ నూటికి నూరు శాతం విజయ వంతం అయినట్లయింది. అయితే, పెట్టుబడులతో పాటు దేశ విదేశాల నుండి తరలివచ్చిన పారిశ్రామిక వేత్తలకు ఘనమైన ఏర్పాట్లు చేపట్టడంలోనూ వారికి స్వాగత సత్కారాలు నిర్వహించడం లోనూ రాష్ట్ర ప్రభుత్వం దావోస్ సదస్సును తలపించేలా ఏర్పాట్లు చేపట్టింది. ముఖేష్ అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్వయంగా స్వాగతం పలికారంటే సమ్మిట్ ఏస్థాయిలో సక్సెస్ అయిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అతిథులకు అంతకుమించిన ఆత్మీయ స్వాగతం కూడా లభించింది. విమానాశ్రయం నుండి కొంత మంది పారిశ్రామికవేత్తలు నేరుగా సభా ప్రాంగణానికి చేరుకోగా మరికొంత మంది ప్రతినిధులు హోటల్ నుండి సభా వేదిక వద్దకు ఒక్కొక్కరిగా చేరుకునే క్రమంలో మంత్రుల బృందం వారికి దగ్గరుండి ఆత్మీయ స్వాగతాన్ని పలికింది. అదేవిధంగా సభలో ప్రసంగాలతోపాటు సదస్సు ప్రారంభానికి ముందు ఆయా దేశాల విదేశాల నుండి హాజరైన ప్రముఖులను సీఎం జగన్ పేరుపేరునా ఆప్యాయంగా పలుకరించారు. జ్యోతి ప్రజ్వలన కు ముందు ఉత్తరాంధ్ర కట్టుబొట్టుతో గిరిజన మహిళలు చేసిన నృత్యం విదేశీపారిశ్రామికవేత్తలను ఆకట్టుకున్నాయి. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన పెట్టుబడుల పండుగకు దేశ విదేశాల నుండి ప్రముఖులు హాజరయ్యారు. ప్రత్యేకించి ప్రముఖ వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ వివిధ సందర్భాల్లో గతంలో రాష్ట్రానికి వచ్చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన పారిశ్రామిక సదస్సుకు హాజరుకావడం ఇదే తొలిసారి. ముఖేష్‌తోపాటు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ రిలయన్స్‌కు చెందిన 12 మంది డైరెక్టర్లను కూడా తన వెంట తీసుకురావడం తొలి రోజు హైలైట్‌గా నిలిచింది. మొత్తం మీద శుక్రవారం అంచనాలకు మించి పారిశ్రామికవేత్తలు సదస్సుకు తరలివచ్చినప్పటికీ 15 మంది పారిశ్రామికవేత్తలు తొలిరోజు సదస్సులో ప్రసంగించడంతోపాటు పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపారు. ఆదిశగా కొన్ని ఒప్పందాలు కూడా జరిగాయి. వారిలో 12 మంది స్వదేశానికి చెందిన దిగ్గజాలు కాగా ముగ్గురు విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు వారంతా తమతమ సంస్థల ద్వారా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంతోపాటు రాష్ట్రప్రభుత్వం స్థానికంగా ఏర్పాటుచేస్తున్న మౌలిక సదుపాయాల గురించి తమతమ ప్రసంగాల్లో స్పష్టంగా వివరించారు. ఆసందర్భంలో సీఎం జగన్ ముఖంలో చిరునవ్వులు కనిపించాయి.

## దావోస్‌ను మరిపించిన సమ్మిట్

రాష్ట్రంలో మరిన్ని భారీ పరిశ్రమలను నెలకొల్పే ప్రక్రియలో భాగంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం దావోస్‌లో సదస్సు నిర్వహించింది. ఆసమయంలో ఆకార్యక్రమం హైలైట్‌గా నిలవడంతోపాటు ప్రపంచ దేశాల్లో చర్చ కూడా నడిచింది. అయితే, తాజాగా విశాఖ వేదికగా జరుగుతున్న పెట్టుబడుల సదస్సు దావోస్‌ను మరిపించేలా జగన్ సర్కార్ ఏర్పాట్లను చేపట్టింది. దీంతో వివిధ దేశాల నుండి వచ్చిన పారిశ్రామికవేత్తలు మౌలిక సదుపాయాలకంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం ఏర్పాట్లు వారిని ఎక్కువగా మరిపించింది.


**352 ఎంఓయూలు.. రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు..**

ఏపీ గ్లోబల్ లో ఇన్వెస్టర్స్ సదస్సులో సునామీలా పెట్టుబడులు వెల్లువెత్తాయి. సుమారుగా 13 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఏపీ ప్రభుత్వంతో అంగీకారం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంతో భాగస్వామ్యానికి సంబంధించి మేం చూపిన దృఢమైన నిబద్ధత కారణంగా, సానుకూల వ్యాపార పరిస్థితులు కారణంగా ఈ రెండు రోజుల సదస్సులో రూ. 13,05,663 కోట్ల పెట్టుబడికి సంబంధించి 352 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటివల్ల 6,03,223 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఎనర్జీ రంగంలోనే రూ. 8,84,823 కోట్లకు సంబంధించి 40 అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాం. 1,90,268 మందికి దీనివల్ల ఉద్యోగాలు వస్తాయి. ఐటీ, ఐటీఈ రంగానికి సంబంధించి 56 ఒప్పందాలను కుదర్చుకున్నాం. వీటి విలువ రూ.25,587 కోట్లు. 1,04,442 మందికి ఉద్యోగాలు వస్తాయి.

టూరిజంకు 117 ఎంఓయూలు కుదుర్చుకున్నాం. రూ.22,096 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 30,787 మందికి ఉద్యోగాలు వస్తాయి.

ఈ సదస్సు వేదికగా రూ.3841 కోట్ల విలువైన 14 పారిశ్రామిక యూనిట్లను ప్రారంభిస్తున్నామని సీఎం జగన్ అన్నారు. దీనివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటెక్, లారస్ ల్యాబ్, హేవెల్స్ఇండియా,




శారదా మెటల్స్ మరియు అల్లాయిస్ తదితర కంపెనీలు ఈపెట్టుబడులను పెట్టాయి. ఈ కంపెనీలను ప్రారంభించుకోవడం గర్వకారణం అన్నారు. గణనీయమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్న రంగాల్లో ఒకటి రెన్యువబుల్ఎనర్జీని నేను గట్టిగా చెప్పగలను అని సీఎం జగన్ అన్నారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పంప్డ్ స్టోరేజీ మరియు గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి వస్తున్న పెట్టుబడులు పునరుత్పాదక శక్తికి సంబంధించిన క్లిష్టతలను పూర్తిగా తగ్గిస్తాయని, శిలాజ ఇంధన ఆధారిత ఉత్పత్తికి విశ్వసనీయ ప్రత్యామ్నాయాన్ని చూపిస్తాయన్నారు. కర్బన రహిత లక్ష్యంగా, గ్రీన్ఎనర్జీ దిశగా అడుగులేస్తున్న భారత్‌కు తన లక్ష్య సాధనలో చక్కటి సహకారాన్ని అందిస్తాయన్నారు.

# మహా సిటీ

**RNI APTEL/2010/34498**

Voume:12 March : 2023 Issue: 10

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన బయో ఏషియా సదస్సు




హైదరాబాద్ వేదికగా మూడ్రోజులపాటు ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు జరిగిన బయోఏషియా-2023 సదస్సు విజయవంతమైంది. ఈ లైఫ్ సైన్సెస్ సదస్సుకు అనూహ్య స్పందన వచ్చింది. దేశ విదేశాల నుంచి దాదాపుగా 5,600 మంది ప్రతినిధులు హాజరయ్యారు. 50కి పైగా దేశాల నుంచి దిగ్గజ కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారక రామారావు మాట్లాడుతూ, లైఫ్‌సైన్సెస్ (జీవశాస్త్రాలు) పరిశ్రమకు తెలంగాణ రాష్ట్రం గమ్యస్థానంగా మారిందని తెలిపారు. ఈ రంగంలో తెలంగాణను నాలెడ్జ్ క్యాపిటల్‌గా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో తయారీ రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రాష్ట్రంలో లైఫ్‌సైన్సెస్ రంగం విలువ 250 బిలియన్ డాలర్లు దాటుతుందని పేర్కొన్నారు. బయో ఏషియా సదస్సు తెలంగాణతోపాటు భారతదేశంలో లైఫ్ సైన్సెస్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని అన్నారు. వందకుపైగా దేశాలకు చెందిన ఆరోగ్య సంరక్షణ, ఔషధ, జీవశాస్త్రాల రంగ అధిపతులను ఈ వేదిక ఒకే చోటికి చేరుస్తున్నదని తెలిపారు. 'అడ్వాన్సింగ్ ఫర్ వన్-షేపింగ్ ది నెక్ట్స్ జనరేషన్ ఆఫ్ హ్యూమనైజ్డ్ హెల్త్‌కేర్' అనే థీమ్‌తో రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం విలువను ప్రస్తుతమున్న 50 బిలియన్ డాలర్ల నుంచి 2030నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచాలని గతంలో లక్ష్యంగా పెట్టుకొన్నప్పటికీ, 2022లోనే 80 బిలియన్ డాలర్లకు చేరిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. జాతీయ సగటు వృద్ధి 14 శాతం ఉంటే, తెలంగాణలో 23 శాతం నమోదైందని, దీనిని బట్టి 2025 నాటికే తాము 100 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకొంటామని తెలిపారు. 2030 నాటికి తెలంగాణ లైఫ్‌సైన్సెస్ ఎకో సిస్టం విలువ 250 బిలియన్ డాలర్లు దాటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. గడచిన ఏడేండ్లలో తెలంగాణ మూడు బిలియన్ డాలర్లకంటే ఎక్కువ నికర కొత్త పెట్టుబడులను ఆకర్షించిందని, తద్వారా 4.5 లక్షలకుపైగా కొత్త ఉద్యోగాలను సృష్టించామని వెల్లడించారు. ఆర్ అండ్ డీతోపాటు సాంకేతిక భాగస్వాములైన అరగెన్, సాయి, సింజెన్, డెలాయిట్,యాక్సెంచర్, టెక్ మహీంద్రా వంటి అనేక సంస్థల సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. నొవార్టిస్ సీఈవో వాస్ నరసింహన్ కీలకోపన్యాసం చేస్తూ, తెలంగాణలో నైపుణ్యంగల సిబ్బందికి కొదవలేదని, తమ విజయం వెనుక తమ ఉద్యోగులదే కీలకపాత్ర అని తెలిపారు. అద్భుత అవకాశాలకు కొలువైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను కోరారు. బయో ఏషియా సీఈవో శక్తి నాగప్పన్ మాట్లాడుతూ, ముచ్చెర్ల ఫార్మా సిటీ, జీనోమ్ వ్యాలీ, డివైజ్ పార్కుల గురించి ప్రచారం చేయటం ద్వారా అనేక అంతర్జాతీయ ఫార్మా, మెడ్‌టెక్, బయోటెక్ కంపెనీల దృష్టిని తెలంగాణ ఆకర్షించిందని తెలిపారు. ఎన్నో కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అమలు చేస్తున్న ప్రణాళికలే ఈ రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో వివిధ కంపెనీల ప్రతినిధులు, విజిటర్లు కలిపి 5,600 మంది పాల్గొన్నారు. 175 ఎగ్జిబిటర్లతో ట్రేడ్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా, ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు రోజుకు దాదాపు 1,100 మంది చొప్పున రెండున్నర రోజుల్లో 2,300 మందికి పైనే సందర్శించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో 2015 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, వీరిలో 50కి పైగా దేశాల నుంచి ఫార్మా కంపెనీల ప్రతినిధులు ఉన్నట్టు వెల్లడించారు.

# ఏప్రిల్ 30న కొత్త సచివాలయం ప్రారంభం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సచివాలయాన్ని ఏప్రిల్ 30న ప్రారంభించాలని, ఆలోపు అన్ని పనులు పూర్తి చేసి సిద్ధం చేయాలని భావిస్తోంది. ఈ మేరకు సీఎం కేసీఆర్ నిర్ణయించారు. అంతకన్నా ముందే అంబేడ్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14న 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తెలంగాణ ఆవిర్భవించిన జూన్ 2న అమరవీరుల స్మారక జ్యోతిని ప్రారంభించనున్నారు. ఈ 3 నిర్మాణాలు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వాటిని పరిశీలించారు. తొలుత సచివాలయాన్ని సందర్శించిన కేసీఆర్.. ప్రధాన ద్వారం, దానికి భోపాల్ నుంచి తెచ్చి ఏర్పాటు చేసిన వుడ్ కార్వింగ్, ఫౌంటెయిన్లు, పచ్చిక బయళ్లు, గుమ్మటాల పనులను.. ప్రహరీ, దాని అవతల వెడల్పు చేస్తున్న రోడ్లు, పార్కింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇంతకుముందు పర్యటించినప్పుడు ఆరో అంతస్తులోని సీఎం చాంబర్‌లో చేయాల్సిందిగా సూచించిన మార్పులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్దకు వెళ్లిన సీఎం కేసీఆర్.. విగ్రహం దిగువన సిద్ధమవుతున్న విశాలమైన హాళ్లు, ఫౌంటెయిన్‌లు, పచ్చి క బయళ్లను పరిశీలించారు. పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని, నాణ్యతలో లోపం లేకుండా చూ డాలని ఆదేశించారు. తర్వాత తెలంగాణ అమరవీరుల స్మారక భవనం వద్దకు సీఎం చేరుకున్నారు. ఆడిటోరియం, ప్రదర్శనశాల, లేజర్‌షో ప్రాంగణం, ర్యాంప్, సెల్లార్ పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం వెంట మంత్రులు కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుమన్, జీవన్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి తదితరులు ఉన్నారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో వివేక్, నిక్కీ హేలీ

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సమయం ఉన్నా ఇప్పటికే భారతీయ సంతతికి చెందిన ఇద్దరూ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లిక్ పార్టీ తరపున తాను పోటీ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో రిపబ్లికన్ పార్టీ తరపున తాను కూడా పోటీ చేస్తున్నట్లు ఇండియన్ అమెరికన్ నిక్కీ హేలి ప్రకటించారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం ఆమె అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో పాటు వివేక్ రామస్వామితో పోటీ పడుతున్నారు.





నిక్కీ హేలీ

51 ఏండ్ల నిక్కీ హేలీ ఐరాసలో అమెరికా అంబాసిడర్‌గా పని చేశారు. రెండు పర్యాయాలు సౌ త్ కరోలినా గవర్నర్‌గా ఎన్నికయ్యారు. పంజాబీ సిక్కు కుటుంబానికి చెందిన నిక్కీ హేలీ అసలు పేరు నిమ్రత నిక్కీ రంధావా. 1960లో వీరి కుటుంబం పంజాబ్ నుంచి అమెరికాకు వలసవెళ్లింది. 2016లో బాబీ జిందాల్, 2020లో కమలా హ్యారిస్ కూడా అమెరికా అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. రెండేళ్ల క్రితం ఆమె తాను ట్రంప్‌కు పోటీ కాదని అన్నారు. కానీ ఇప్పుడు ఆమె మనసు మార్చుకున్నారు. హేలీ తన తదుపరి ప్రణాళికలకు సంబంధించిన వీడియోను విడుదల చేసి బరిలో ఉన్నట్లు ప్రకటించారు.

రిపబ్లికన్ పార్టీ వార్షిక మితవాద రాజకీయ కార్యాచరణ సమావేశాన్ని ఉద్దేశించి హేలీ ప్రసంగించారు. ఈ సందర్భంగా.. అమెరికా ఇంతవరకు ఎదుర్కొన్న శత్రువుల్లోకెల్లా అత్యంత బలమైన, క్రమశిక్షణాయుతమైన ప్రత్యర్థి చైనాయేనని వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడాలపై వారం రోజులపాటు ఎగిరిన తరవాతే చైనా బెలూన్‌ను కూల్చివేశారని, ఇది జాతికి ఇబ్బందికరమైన పరిణామని మండిపడ్డారు. "చైనా గూఢచారి బెలూన్ మన గగనతలంలో ఎగరడం అమెరికన్లు చూస్తారని నా జీవితంలో ఎప్పుడూ అనుకోలేదు. ఇది జాతీయ స్థాయిలో అవమానంగా మారింది" అని హేలీ మండిపడ్డారు. అమెరికాకు ఫెంటానిల్ అనే మత్తు పదార్థాన్ని అక్రమంగా పంపుతున్న చైనా అన్ని డ్రగ్స్ ముఠాల కంటే అత్యంత ప్రమాదకరమైందని ఆరోపించారు. కోవిడ్-19తో మొదలు అనేక సమస్యలకు చైనాను జవాబుదారీ చేయాలని హేలీ డిమాండ్ చేశారు. చైనాలోని వుహాన్ నగరం హువానాన్ మార్కెట్ నుంచి కరోనా కారక సార్స్ కోవ్ 2 వైరస్ ప్రపంచమంతటికీ వ్యాపించిందని ధ్వజమెత్తారు. అమెరికాలో చైనా కంపెనీలు 3,80,000 ఎకరాల భూమిని సొంతం చేసుకున్నాయని, ఆ భూముల్లో కొన్ని అమెరికా సైనిక స్థావరాల పక్కనే ఉన్నాయని గుర్తు చేశారు. బైడెన్ ప్రభుత్వం దీన్ని సాగనివ్వడం తనకు నమ్మశక్యంగా లేదన్నారు. అమెరికా విశ్వవిద్యాలయాలు మన నిధులను తీసుకుంటాయో.. చైనా నిధులను తీసుకుంటాయో తేల్చుకోవాలనీ, రెండు దేశాల నుంచీ లబ్ధి పొందుతామంటే కుదరదని స్పష్టం చేశారు. డెమొక్రాట్ అధ్యక్షుడు బైడెన్ హయాంలో అమెరికా అప్పుల భారం 31 లక్షల కోట్ల డాలర్లకు చేరుకుందనీ, వచ్చే పదేళ్లలో మరో 20 లక్షల కోట్ల డాలర్ల మేరకు అప్పులు చేయబోతున్నారని విమర్శించారు.

'నేను సోషలిజంవైపు ప్రయాణిస్తోన్న అమెరికా ఆపదానికి, దేశంలోనుకున్న స్వీయ-ద్వేషాన్ని అంతం చేయడానికి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నాను.. బలమైన, గర్వించదగిన అమెరికాను పునరుద్ధరించడానికి నేను అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నాను.. నేను భవిష్యత్తును చూసినప్పుడు మన దేశం స్వేచ్ఛ, అవకాశాలతో పునర్నిర్మించబడింది.. కానీ వర్తమానం లో నేను దీనికి విరుద్ధమైంది చూస్తున్నాను. జో బైడెన్, డెమొక్రాట్లు అణచివేత, పేదరికం, చట్టవిరుద్ధమైనవి మనకు ఇస్తున్నారు" అని హేలీ బైడెన్ యంత్రాంగంపై విమర్శలు గుప్పించారు.

**పోటీలో వివేక్ రామస్వామి**

అమెరికా అధ్యక్ష రేసులో నిలవాలని భారతీయ అమెరికన్, ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి కూడా యోచిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం నిక్కీ హేలీతో ఆయన పోటీ పడనున్నారు. భారతీయులైన వివేక్ తల్లిదండ్రులు అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. వివేక్ అమెరికాలోని సిన్సినాటిలో జన్మించారు. హార్వర్డ్, యేల్ యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం చేసిన ఆయన బయోటెక్ పరిశ్రమను స్థాపించి విజయవంతమైన వ్యాపారవేత్తగా, మిలియనీర్‌గా ఎదిగారు. రిపబ్లికన్ పార్టీ నేతలతో మంచి సంబంధాలు కలిగిన ఆయన ఈసారి అధ్యక్ష బరిలో తన అదృష్టం పరీక్షించుకోవాలని చూస్తున్నారు. 'అమెరికాను మళ్లీ అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేస్తా. అంతకుముందు మనం అమెరికా గొప్పదనాన్ని మరోసారి పునశ్చరణ చేసుకుందాం. చైనా ఆధిపత్యం వంటి సవాళ్లను అమెరికా ఎదుర్కొంటోంది. అమెరికా సార్వభౌమత్వాన్ని చైనా ఉల్లంఘిస్తోంది. ఒక వేళ రష్యా నిఘా బెలూన్ వచ్చి ఉంటే కూల్చి వెంటనే ఆంక్షలు విధించేవాళ్లం. చైనా



విషయంలో ఆంక్షలు ఎందుకు విధించలేకపోయాం?. ఎందుకంటే ఆధునిక ప్రపంచంలో ఉత్పత్తుల కోసం చైనాపై మనం అంతలా ఆధారపడ్డాం. ఆర్థికంగా ఇలా మరో దేశంపై ఆధారపడే పరిస్థితికి చరమగీతం పాడదాం' అని ఫాక్స్‌న్యూస్ ప్రైమ్‌టైమ్ షో సందర్భంగా వివేక్ వ్యాఖ్యానించారు. తాను అధ్యక్ష పీఠమెక్కితే- విద్యాశాఖను రద్దు చేస్తానని, అసలు ఆ శాఖ ఎందుకు ఉందో కూడా తెలియదని వివేక్ రామస్వామి పేర్కొన్నారు. ప్రముఖ దర్యాప్తు సంస్థ 'ఎఫ్‌బీఐ'ని కూడా రద్దు చేసి, దాని స్థానంలో కొత్త సంస్థను ఏర్పాటుచేస్తానన్నారు. చైనాతో అమెరికా కంపెనీలు వ్యాపారాలు చేయకుండా నిషేధిస్తాననీ స్పష్టం చేశారు. కన్జర్వేటివ్ రాజకీయ కార్యాచరణ సదస్సు (సీపీఏసీ)లో ఆయన ప్రసంగించారు. దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి, ఆయన ప్రతిపాదించిన 'అమెరికా ఫస్ట్' అనే విధానం నుంచి తాను స్ఫూర్తి పొందుతున్నట్లు చెప్పారు. జాతి, లింగం, పర్యావరణం అనేవి లౌకిక మతాలుగా మారి అమెరికాను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని రామస్వామి వ్యాఖ్యానించారు. శరీరం రంగు ఆధారంగా వ్యక్తుల నేపథ్యాన్ని గుర్తిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో దిగాలంటే ముందుగా వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ, డొనాల్డ్ ట్రంప్‌లలో ఎవరో ఒకరు రిపబ్లిక్ పార్టీలో పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా ప్రైమరీ ఎన్నికల్లో నెగ్గాలి. వచ్చే ఏడాది జనవరిలో ఈ ప్రక్రియ మొదలుకానుంది. అధ్యక్ష ఎన్నికలు వచ్చే ఏడాది నవంబర్ ఐదో తేదీన జరుగుతాయి. 2016లో బాబీ జిందాల్, 2020లో కమలాహ్యారిస్, ఈసారి నిక్కీ హేలీ తర్వాత అధ్యక్ష ఎన్నికలకు దిగిన నాలుగో ఇండో-అమెరికన్ వివేక్ రామస్వామికావడం విశేషం.



# దుబాయ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా , తెలుగు అసోసియేషన్ వారు దుబాయి లోని వెస్ట్ జోన్ హోటల్ లో మార్చ్ 4 సాయంత్రం వుమెన్ అండ్ చైల్డ్ షో ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలుగు అసోసియేషన్ తరఫున సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీ సాయి ప్రకాష్ సుంకు గారి ఆధ్వర్యంలో శ్రీమతి ఫ్లోరెన్స్ విమల, శ్రీమతి ఉషాదేవి లు సంధానకర్తలు గా వ్యవహరించారు.

తెలుగు అసోసియేషన్ తరఫున శ్రీ మోహన కృష్ణ గారు సాదరంగా ఆహ్వానిస్తూ స్వాగత ఉపన్యాసం చేసారు

భారతదేశంలో అనాదిగా మహిళకు ఒక ప్రత్యేక స్టానం ఇవ్వబడిందని, మహిళలను మాతృమూర్తిగా, దేవతా మూర్తిగా, జన్మభూమి గా కొలుచుకుంటాము అని చెప్పారు. అటువంటి మూర్తులు ప్రస్తుతం అష్ట ఐశ్వర్య ప్రదాయినులుగా అనేక రంగాలలో రాణిస్తూ మానవాళికి స్పూర్తిప్రదాయకులుగా ముందు కు సాగుతున్నారని కొనియాడారు.

య.ఏ.ఈ లోని ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చి వివిధ రంగాలలో రాణించి విశిష్ట సేవలను అందిస్తున్న మహిళా మణులను, తెలుగింటి ఆడపడుచులను సాదరంగా సన్మానించారు.

1. **శ్రీమతి ఆయేషా షేక్ గారు , విద్యా రంగం**
2. **శ్రీమతి ఉదయలక్ష్మి భమిడిపల్లి గారు, వైద్య రంగం**
3. **డాక్టర్ సుధా మధుసూదన్ గారు, వ్యాపార రంగం**
4. **శ్రీమతి శిరీష మానేపల్లి గారు**
5. **శ్రీమతి ఏంజిలో జో గారు**
6. **శ్రీమతి సుభద్ర రావు గారు**

**న్యాయవాద రంగం మరియు సామాజిక సేవా రంగం**

7. **శ్రీమతి షీలా థామస్ గారు**
8. **శ్రీమతి అనూరాధ వొబ్బిలిశెట్టి గారు, సాంస్కృతిక రంగం**
9. **శ్రీమతి ప్రీతి తాతంభొట్ల, ఆర్థిక రంగం**
10. **శ్రీమతి నిశ్చలా దేవి గారు, సామాజిక సేవా రంగం**
11. **శ్రీమతి గీత గారు**

ఈ సందర్భంగా దుబాయి లోని చిన్నారులు చేసిన రెట్రో నృత్య ప్రదర్శనలు, స్పెషల్ కిడ్స్ ప్రదర్శనలు, ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి.

తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు దినేష్ కుమార్ ఉగ్గిన గారు, ఉపాధ్యక్షుడు మసిఉ ద్దీన్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ వివేకానంద బలుసా గారు, కల్చరల్ డైరెక్టర్ వెంకట సురేష్ గారు, కమ్యూనిటీ డైరెక్టర్ రవి వుట్నూరి, మార్కెటింగ్ డైరెక్టర్ అంబేద్కర్ కార్యక్రమానికి విచ్చేశారు

తెలుగు అసోసియేషన్ తరఫున అడ్డగాళ్ళ మోహన కృష్ణ, ఫహీమ్, విజయభాస్కర్, భీం శంకర్, శరత్ చంద్ర కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చూసుకున్నారు




# చికాగోలో "తానా"తరంగం.. తెలుగు ఆడపడుచుల "ఉమెన్స్ డే" పండగ వైభవం



నేడు మహిళలే మహారాణులు.. భువిపైనే కాదు.. అంతరిక్షంలోనూ మగువలు సత్తా చాటుతున్నారు. అందుగలరు ఇందులేరని సందేహమే వలదు. ఎందెందు వెతికినా మహిళా విజయ నినాదం ప్రతిధ్వనిస్తూనే ఉంది. ముఖ్యంగా అగ్రరాజ్యం అమెరికాలో మన మహిళా లోకం ఇప్పటికే సత్తా చాటింది.. చాటుతోంది. ఉత్తర అమెరికా తెలుగు అసోసియేషన్ (తానా) లోనూ మన మహిళలు సత్తా చాటుతున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తమ కళలు, సృజన, అభిరుచులు అన్నీ బయటపెట్టారు.

తానాలో ఉమెన్ సర్వీస్ కోఆర్డినేటర్ విశేష సేవలందిస్తూ.. అమెరికాలో, భారత్ లో సేవయే పరమావదిగా ముందుకెళుతున్నారు ఉమా ఆరమండ్ల కటికి గారి ఆధ్వరంలో 'తానా మహిళా దినోత్సవం' చికాగోలో అంగరంగ వైభవంగా జరిగింది. మహిళల శక్తియుక్తులు, వారి సామర్థ్యాన్ని ఉమా గారు వెలికితీశారు. ఎంతో ఉత్సాహంగా మహిళలను ఈ వేడుకలో పాలుపంచుకునేలా చేయడంలో.. మహిళలను తట్టిలేపడంలో వారి టాలెంట్‌ను ఎలుగెత్తి చాటడంలో ఉమా గారు కీలక పాత్ర పోషించారు. తానా లాంటి తెలుగు అసోసియేషన్‌లో 'ఉమా' గారి సేవలు ఇప్పటికీ ఎంతో మందికి స్ఫూర్తిని పంచుతూనే ఉన్నాయి. ఎంతో మంది మహిళలు ఉమా గారి స్ఫూర్తితో తానాలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. మహిళలకంటూ ఓ గుర్తింపును సంపాదించిపెడుతున్న ఉమాగారి సేవలు మరింతగా ఇనుమడింప చేయాలని.. ఆమె మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ కొనియాడడం విశేషం. తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆధ్వర్యంలో ఉమా గారు ఉమెన్స్ కోఆర్డినేటర్‌గా ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని చికాగోలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ వారాంతంలో జరిగిన తానా ఉమెన్స్ డే (TANA Womenday) సంబరాలు చికాగో మహిళలని ఆనందడోలికలలో ముంచెత్తాయి. మహిళలు ఉత్సాహంగా ఈ సంబురాల్లో పాల్గొన్నారు.



# కొలంబస్‌లో తానా కిక్ ఆఫ్ ఈవెంట్

తానా మహాసభల కిక్ ఆప్ ఈవెంట్‌ను ఒహాయోలోని కొలంబస్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరితోపాటు పలువురు తానా నాయకులు పాల్గొన్నారు. ఈ కిక్ ఆఫ్ ఈవెంట్‌ను తానా మాజీ బోర్డ్ డ్కెరెక్టర్, తానా కన్వెన్షన్ కార్పొరేట్ చ్కెర్ జగదీష్ ప్రభల సమన్వయంతో విజయవంతంగా జరిపారు. ఈ కార్యక్రమానికి దాదాపు 120 మందికిపైగా దాతలు, స్పాన్సర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా 100,000 డాలర్లను విరాళంగా సేకరించారు. ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి, కన్వెన్షన్ కోఆర్డినేటర్ రవి పొట్లూరి, డెట్రాయిట్ తెలుగు సంఘం అధ్యక్షుడు కిరణ్ దుగ్గిరాల, మీడియా చ్కెర్ శ్రీ అట్లూరి, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేని, కమిటీ సభ్యులు శివచావా, శ్రీకాంత్ మునగాల, వేణు చావా, సత్య బండారు, సిద్ధార్థ రేవూరు, కాళీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలు




తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘం (టిఎల్‌సిఎ) శోభకృత్ ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 1వ తేదీన న్యూయార్క్‌లోని ఫ్లషింగ్‌లో ఉన్న హిందూ టెంపుల్‌లో ఈ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని, ఉగాది వేడుకలతోపాటు శ్రీరామనవమి వేడుకలు కూడా జరుగుతాయని టిఎల్‌సిఎ కార్యనిర్వాహక వర్గం తెలిపింది. ఈ వేడుకల్లో భాగంగా పంచాంగ పఠనం, సంగీతం, సాహిత్యం, నాటకం, నాట్యం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామని అందరూ ఈ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని నాయకులు కోరారు.

**ఏప్రిల్ 15న టాంటెక్స్ ఉగాది వేడుకలకు సన్నాహాలు..**




ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 15వ తేదీన పెద్ద ఎత్తున ఉగాది వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎర్రం శరత్ రెడ్డి తెలిపారు.




**టిఏజిడివి ఉగాది వేడుకలు**

తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డేలవర్ వ్యాలీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన ఉగాది వేడుకలను స్వర్ణోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**డిట్రాయిట్‌లో ఉగాది వేడుకలకు సన్నాహాలు**




డిట్రాయిట్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**“సిలికానాంధ్ర” ఉగాది వేడుకలకు వెంకయ్య నాయుడు..**

మార్చి 25న సిలికానాంధ్ర ఆధ్వర్యంలో నిర్వహించే ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు మాజీ




ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారు.

## కాలానికి సంబంధించిన పండుగ...ఉగాది

నూతన సంవత్సర దినమే ఉగాది. తెలుగువారి తొలిపండుగ కూడా ఉగాదే. అన్నింటికి ప్రారంభదినం కూడా ఉగాదే. తొలి ఋతువైన వసంతం, మాసాలలో మొదటిదైన చైత్రం. పక్షములలో మొదటిదైన శుక్ల పక్షం. తొలి తిథి పాడ్యమి, ఇలా అన్ని కలగలిపిన చైత్ర శుక్ల పాడ్యమినే మనం సంవత్సరాదిగా జరుపుకుంటున్నాం.

**చైత్రమాసి జగద్బ్రహ్మాస సర్జ ప్రథమే హని!**
**శుక్లపక్షే సమగ్రంతు తదా సూర్యోదమే సతి!!**

బ్రహ్మదేవుడు చైత్ర శుద్ధ పాడ్యమినాడే సృష్టి రచనకు పూనుకున్నాడని, ఈ రోజును యుగాదిగా పిలవడం వెనుక ఉన్న కారణం ఇదేనని చతుర్వర్గ చింతామణి చెబుతోంది. దీనిని ప్రకృతి సంబంధమైన పండుగ కూడా పేర్కొంటారు. చంద్ర, సూర్య గ్రహ, ఋతుమాసాదులకు సంబంధించిన పండుగ. సూర్యుడు భూమధ్యరేఖపై ఉండే చైత్ర శుద్ధపాడ్యమి నాటి శుభకాలం. ఈనాడే బ్రహ్మ జగత్‌సృష్టిని ప్రారంభించినట్లు బ్రహ్మపురాణం చెబుతోంది. ఇది యుగ, దిన, మాస, వర్షారంభకాలం అని మన పెద్దలు అంటారు. మన ప్రాచీన దేశమానకాలం ప్రారంభమైంది కూడా ఈనాడే. చాంద్రమాన ప్రకారంగా ఈ ఉగాది పండుగకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. తన ఉనికి, మనుగడకు కారణమైన వసంత ఋతువేళను యుగాలకు ఆదిగా, సంవత్సర ప్రారంభంగా భావిస్తూ అందరూ వేడుకలను చేసుకుంటారు. యజుర్వేదంలో మధుశ్చ మాధవశ్చ వాసంతికావృత్ అంటూ ఈ యుగాది నుంచే వసంతకాలం ప్రారంభమని, దీనినే మధుమాసమని అంటారని తెలుపుతోంది. తెలుగువారు ఈ పండుగను ఉగాది అని పిలిస్తే కర్ణాటక, మహారాష్ట్రుల వారు

# నాట్స్ సంబరాల నిర్వహణపై చర్చించిన నాట్స్ బోర్డ్



అమెరికాలో తెలుగుజాతికి అండగా నిలుస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు న్యూజెర్సీలో సమావేశమైంది. మే లో న్యూజెర్సీలో జరగనున్న నాట్స్ అమెరికా తెలుగు సంబరాలపై ప్రధానంగా నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం లో చర్చించారు. అంగరంగ వైభవంగా అమెరికా తెలుగు సంబరాలు నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లు, రూపొందించే కార్యక్రమాలను నాట్స్ అమెరికా తెలుగు సంబరాల కమిటీ కన్వీనర్ శ్రీధర్ అప్పసాని వివరించారు. తల్లిదండ్రులను గౌరవించుకునే సరికొత్త కార్యక్రమం పేరెంట్స్ గ్రీట్ అండ్ మీట్ సంబరాలకే ప్రత్యేకంగా నిలుస్తుందని శ్రీధర్ తెలిపారు. యువతకు ప్రత్యేకంగా జలీనియల్ అనే కార్యక్రమం, బిజినెస్ ఫోరమ్, ఉమెన్స్ ఫోరమ్, ప్రముఖ సంగీత దర్శకులు మణిశర్మ , థమన్ ల సంగీత విభావరులు ఉ ఒడనున్నాయన్నారు. అమెరికా లో తొలిసారిగా మహిళా అష్టావధానం వంటి ప్రత్యేక సాహితీ కార్యక్రమం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వాలీబాల్, టెన్నిస్ టోర్నమెంట్ వంటి క్రీడా పోటీలు ఇంకా ఎన్నో కార్యక్రమాల గురించి శ్రీధర్
వివరించారు. ఆహ్వాన కమిటీ, ట్రాన్స్పోర్ట్ కమిటీ, బాన్క్వెట్ కమిటీ, రిజిస్ట్రేషన్, ఫుడ్, వాలంటీర్, వెండర్ కమిటీ, సూవెనీర్, ఆడియో విసువల్, డెకొరేషన్ వంటి పలు కమిటీలు తమ తమ టీమ్ ల పురోగతిని పవర్ పాయింట్ ద్వారా ప్రదర్శించారు.

# గల్ఫ్ కార్మికులతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆత్మీయ సమ్మేళనం




ఇండియన్ పీపుల్స్ ఫోరం (దుబాయ్) తెలంగాణ కౌన్సిల్ ఆధ్వర్యంలో దుబాయ్‌లోని ఆల్కుజ్ ప్రాంతంలోని అంబాసిడర్ స్కూల్లో తెలంగాణ గల్ఫ్ కార్మికులతో  ఆత్మీయ సమ్మేశనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ విదేశీ వ్యవహారాల శాఖ ఇంఛార్జి డాక్టర్ విజయ్ చౌతైవాలే, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇండియన్ పీపుల్  ఫోరం యూఏఈ అధ్యక్షుడు జితేంద్ర  వైద్య అధ్యక్షత వహించారు. ఫోరం ప్రధాన కార్యదర్శి రంజీత్ కోడోత్ అతిథిగా పాల్గొన్నారు. ఫోరం తెలంగాణ విభాగం అధ్యక్షుడు కుంభాల మహేందర్ రెడ్డి స్వాగత ఉపన్యాసం చేశారు.  ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ బుర్జ్ ఖలీఫాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఇళ్లు కొనుక్కొంటూ తెలంగాణ నాయకులు కొందరు ధనవంతులయితే పేద ప్రజలు మాత్రం గూడు కోసం విదేశాలకు వస్తున్నారని అన్నారు.

తెలంగాణ ప్రజలతో పాటుగా విదేశాలలో ఉంటున్న తెలంగాణ బిడ్డలను కూడా ముఖ్యమంత్రి కె.సి.ఆర్ తన శుష్క వాగ్దానాలతో దగా చేసారని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గల్ఫ్ దేశాలలోని ప్రవాసీయుల సమస్యలన్నీ కూడా పరిష్కారం చేస్తామని ఆయన హామీనిచ్చారు.




# పెన్సిల్వేనియా, హారీస్‌బర్గ్ లో తానా కిక్ ఆఫ్ మీటింగ్ సక్సెస్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు అంగరంగ వైభవంగా నిర్వహించే మహాసభలు ఈ సంవత్సరం జూలై 7,8,9 తేదీల్లో ఫిలడెల్ఫియాలో వైభవంగా జరగనున్నాయి. ఈ మహాసభలకు ముందు జరిగే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పెన్సిల్వేనియా, హారీస్‌బర్గ్ లో తానా కిక్ ఆఫ్ మీటింగ్ జరిగింది. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తానా అభిమానులు, శ్రేయోభిలాషులు, దాతలు, ఇతర తెలుగు సంఘాల నాయకులు హాజరై మహాసభల విజయ వంతానికి తమవంతుగా సహకారాన్ని అందిస్తామని హామి ఇచ్చారు.
తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, అమెరికాలోని కమ్యూనిటీకి అవసరమైన సేవా కార్యక్రమాలను చేస్తోందని, అలాగే మాతృరాష్ట్రంలోని ప్రజలకు కూడా తానా సేవలందిస్తున్న విషయాన్ని తెలియజేస్తూ తానా ఇకముందు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలతోపాటు కమ్యూనిటీకి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు.
మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, తానా మహాసభల్లో పాల్గొనడమే గొప్పగా భావిస్తారని, ఈసారి ఈ మహాసభలను ఫిలడెల్ఫియాలో దాదాపు 22 సంవత్సరాల తరువాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఈ ప్రాంతంలోని తెలుగువారందరిపై ఉందని అంటూ, ఈ మహాసభల విజయవంతానికి సహకరించడానికి ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాదాలను తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తానా మహాసభల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి మందలపు, కార్యదర్శి సతీష్ తుమ్మల, మిడ్ అట్లాంటిక్ ప్రాంత ప్రతినిధి సునీల్ కోగంటి, విల్మింగ్టన్ సిటీ కోఆర్డినేటర్ లక్ష్మణ్ పర్వతనేని,హారీస్ బర్గ్ సిటీ కోఆర్డినేటర్ వెంకట్ చిమిలి, శ్యామ్ బాబు వెలువోలు, ఆటా మాజీ అధ్యక్షుడు పరమేష్ భీంరెడ్డి, సతీష్ చుండ్రు, వెంకట్ సింగు, కిరణ్ కొత్తపల్లి, హను తిరుమల రెడ్డి తదితరులు పాల్గున్నారు. ఈ కార్యక్రమాలలో ఆటా, నాటా, టాటా, డాటా, హారీస్‌బర్గ్  తెలుగు సంఘం ప్రతినిధులతో పాటు ఇతరులు కూడా  హాజరై తానా మహాసభలకు తమ తోడ్పాటు ఉంటుందని ప్రకటించారు.

# న్యూ జెర్సీలో టిటిఎ అధ్యక్షుడితో మీట్ అండ్ గ్రీట్



న్యూ జెర్సీలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం (టిటిఎ) అధ్యక్షుడు వంశీ రెడ్డితో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని టిటిఎ న్యూజెర్సీ ఛాప్టర్ ఏర్పాటు చేసింది. సౌత్ ప్లెయిన్ ఫీల్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిటిఎ అధ్యక్షుడు వంశీ రెడ్డి మాట్లాడుతూ, టిటిఎ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.

# రవితేజ చిత్రంలో హీరోయిన్‌లు



మాస్ మహారాజా రవితేజ గత ఏడాది ధమాకా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందిన రావణాసుర సినిమా ఏప్రిల్ 7వ తారీకున సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సినిమాలో రవితేజ లాయర్‌గా కనిపించబోతున్నాడని తెలుస్తోంది. ఇప్పటికే విడుదల అయిన గ్లిమ్స్ తో రవితేజ పాత్ర విషయంలో సస్పెన్స్ నెలకొంది. తాజాగా టీజర్ ను ప్రేక్షకుల ముందుకు చిత్ర యూనిట్ సభ్యులు తీసుకు వచ్చారు. టీజర్ చూసిన తర్వాత సినిమాపై ఆసక్తి మరింత పెరగడంతో పాటు సినిమాలోని రవితేజ పాత్ర గురించి సస్పెన్స్ మరింతగా పెరిగింది. రావణాసుర టైటిల్ కు తగ్గట్లుగా రవితేజ నిజంగానే నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నాడా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రవితేజ రావణాసుర సినిమా లో నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతు న్నాడా అనే అనుమానాలు టీజర్ ను చూస్తూ ఉంటే అనిపిస్తుంది. రవితేజ విభిన్నమైన షేడ్స్ లో కనిపించడంతో పాటు డైలాగ్స్ చూస్తూ ఉంటే సినిమా పై ఆసక్తి మరింతగా పెరుగుతుంది అనడంలో సందేహం లేదు. రవితేజతో పాటు ఈ సినిమా లో సుశాంత్.. శ్రీరామ్.. అను ఇమాన్యూల్.. మేఘా ఆకాష్.. ఫరియా అబ్దుల్లా.. పూజిత పొన్నాడ.. రావు రమేష్.. మురళి శర్మ.. సంపత్ రాజ్.. నితిన్ మెహతా ఇంకా ఎంతో మంది ప్రముఖ నటి నటులు ఈ సినిమాలో నటించారు. సుధీర్ వర్మ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా రవితేజ కు మరో భారీ విజయాన్ని కట్టబెట్టడం ఖాయం అంటూ అభిమానులు చాలా ధీమాతో ఉన్నారు.

## మూడు ముళ్ల బంధంతో ఒక్కటైన మనోజ్ - మౌనిక



టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ - భూమా మౌనిక వివాహం ఇటీవల వైభవంగా జరిగింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని మంచు లక్ష్మి నివాసంలో మౌనిక మెడలో మనోజ్ మూడు ముళ్లు వేశాడు. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, ఇరు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. టీజీ వెంకటేశ్, కోదండరామిరెడ్డి, పరుచూరి గోపాలకృష్ణ, నిక్కీ గల్రానీ, దేవినేని అవినాశ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధువు మౌనికా రెడ్డికి దివంగత భూమా నాగిరెడ్డి–శోభానాగిరెడ్డి రెండో కుమార్తె . ఈ వివాహానికి భూమా అఖిల ప్రియ, ఆమె సోదరుడు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

## లాల్ సలామ్



పాన్ ఇండియా ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న లాల్ సలామ్ చిత్రంలో తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్నాడు. అందుకు సంబంధించిన విషయాన్ని తెలియజేస్తూ టైటిల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు.ఈ సినిమాలో, విష్ణు విశాల్ .. విక్రాంత్ ముఖ్యమైన పాత్రలను పోషిస్తున్నారు. జీవిత రాజశేఖర్ ఈ సినిమాలో ఒక కీలకమైన పాత్రను చేస్తుండటం విశేషం. ఏఆర్ రెహ్మాన్ సంగీతం ఈ సినిమాకి హైలైట్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్రెడీ రజనీ చేస్తున్న 'జైలర్' తరువాత ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రజనీకాంత్ క్రేజ్ కీ .. ఆయన బాడీ లాంగ్వేజ్ కి తగిన కథ ఇది. లుక్ పరంగా కూడా కొత్త రజనీకాంత్ ని ప్రేక్షకుల ముందుంచే సినిమా ఇది. ఆయన మార్కెట్ కి తగినట్టుగా భారీ బడ్జెట్ తోనే ఈ సినిమాను లైకా వారు నిర్మిస్తున్నారు. ఐశ్వర్య రజనీకాంత్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.



# ఎన్టీఆర్ చిత్రంలో జాన్వీకపూర్

కొరటాల శివ దర్శకత్వంలో నందమూరి కల్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కొసరాజు హరి కృష్ణ, సుధాకర్ మిక్కిలినేని నిర్మిస్తున్న ఎన్టీఆర్ 30 చిత్రంలో ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ నటి జాన్వీకపూర్ (దివంగత శ్రీదేవి కుమార్తె) హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మేరకు చిత్ర బృందం అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేసింది. ఇదేనెలలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభిస్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సినీ పరిశ్రమలో అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు సినిమా టోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాబుసిరిల్, ఎడిటర్ శ్రీకరప్రసాద్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు అనిరుద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.

నిజానికి గతంలో జాన్వీ కపూర్ కొన్ని ఇంటర్వ్యూలలో తనకు జూనియర్ ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టం అని ఆయనతో ఒక్క సినిమా అవకాశం వచ్చినా చాలంటూ పేర్కొంది. ఆ తర్వాత ఎందుకో విజయ్ దేవరకొండ మీద కూడా ఆసక్తి చూపించింది. కానీ ఇప్పుడు ఏకంగా ఎన్టీఆర్ సరసన హీరోయిన్ గా నటించే అవకాశం రావడం గమనార్హం.

ఇక ఎన్టీఆర్ 30 సినిమాలో హీరోయిన్ గా అవకాశం వచ్చిన సందర్భంగా ఆమె ఒక మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ ఉండడం చాలా ఆనందంగా ఉందని ఈ సినిమాకి సంబంధించి స్క్రిప్ట్ కూడా చాలా అద్భుతంగా ఉందని పేర్కొంది.

కాగా బాలకృష్ణ చేయలేని ఒక కాంబినేషన్ ని కూడా తారక్ ఫిక్స్ చేసుకున్నాడు. సీనియర్ ఎన్.టి.ఆర్ శ్రీదేవి సూపర్ హిట్ కాంబో. వారిద్దరు కలిసి ఎన్నో సినిమాల్లో కలిసి నటించారు. ఎన్.టి.ఆర్ తో పాటుగా ఏఎన్నార్ తో కూడా శ్రీదేవి నటించగా ఆ తర్వాత నాగార్జున ఫాం లోకి వచ్చాక ఆయనతో కూడా కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. చిరు వెంకటేష్ నాగార్జున ముగ్గురు కూడా శ్రీదేవితో జత కట్టారు. ఒక్క బాలకృష్ణ మాత్రమే శ్రీదేవితో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. శ్రీదేవితో బాలయ్య కలిసి ఎందుకు నటించలేదు అన్న కారణం పక్కన పెడితే. మళ్లీ అదే శ్రీదేవి ఫ్యామిలీ హీరోయిన్ తనయురాలు జాన్వి కపూర్ తో జూనియర్ ఎన్.టి.ఆర్ రొమాన్స్ చేస్తున్నాడు. ఎన్.టి.ఆర్ 30వ సినిమాకు జాన్వి కపూర్ ని హీరోయిన్ గా ఫిక్స్ చేశారు మేకర్స్.

# నాని దసరా సందడి

న్యాచురల్ స్టార్ నాని త్వరలోనే దసరా తో థియేటర్లలో సంచలనం సృష్టించేందుకు రెడీ అవుతున్నాడు. మార్చి 30న థియేటర్లలో సందడి చేయనుంది దసరా సినిమా. నాని అండ్ దసరా టీం ముంబైలో హోలీని జరుపుకుంది. ముంబై వీధులు ఊర మాస్ డప్పు చప్పుళ్లు, డీజే సౌండ్స్ తో మార్మోగిపోగా.. మూవీ లవర్స్, ఫాలోవర్లు, అభిమానుల సమక్షంలో హోలీ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నాడు ఓ వైపు దసరా ప్రమోషన్స్, మరోవైపు హోలీ వేడుకలతో అభిమానుల్లో ఫుల్ జోష్ నింపాడు నాని. ఈ ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. ఇటీవలే దసరా నుంచి ఛమీకీలా అంగిలేసి ఓ వదినే అంటూ సాగే మూడో పాట విడుదలవగా.. నెట్టింట్ హల్ చల్ చేస్తోంది.

తెలంగాణలోని సింగరేణి బొగ్గు గని బ్యాక్‌డ్రాప్ విలేజ్ నేపథ్యంలో సాగే స్టోరీతో వస్తోంది దసరా. ఈ చిత్రంలో కీర్తిసురేశ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. దసరాలో సాయికుమార్, సముద్రఖని, జరీనా వహబ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. సంతోష్ నారాయణన్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నాడు. మరోవైపు ధూమ్ ధాం దోస్తాన్ సాంగ్ కూడా నెట్టింటిని షేక్ చేస్తోంది. దసరా ప్రపంచవ్యాప్తంగా తెలుగు,తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# లండన్ లో శర్వానంద్ మూవీ



హీరో శర్వానంద్ నటిస్తున్న 35వ చిత్రానికి శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీ–జీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కొనసాగుతోంది. పోస్టర్ లో లండన్‌ను లొకేషన్ గా సూచిస్తున్నాయి. సినిమాలో శర్వానంద్ క్యారెక్టర్ ఎంత క్రేజీగా ఉండబోతుందో పోస్టర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళ కంపోజర్ 'హృదయం' ఫేమ్ హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రహణం విష్ణు శర్మ, ఎడిటర్ ప్రవీణ్ పూడి ఇతర వివరాలను చిత్ర బృందం త్వరలో తెలియజేస్తారు.

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

PREMIUM VILLA PLOTS

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

**@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.**

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*


*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens -1&2

## Farms & Resorts @ Kolanupaka












**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*

నమస్తే NRI .నెట్
World Digital News Portal For NRI Telugus

# ఆఫీస్ స్పేస్‌కు పెరిగిన డిమాండ్...

దేశంలో రియల్ ఎస్టేట్ రంగంలో ముఖ్యంగా ఆఫీస్ స్పేస్‌కు బాగా డిమాండ్ ఉంటోంది. దానికితోడు వాణిజ్య లీజింగ్ కార్యకలాపాలు 2023-24లో సైతం 10-15 శాతం ఆరోగ్యకర వృద్ధిని సాధించే అవకాశం ఉందని క్రిసిల్ నివేదిక తెలిపింది. ఆఫీసుల నుంచి కార్యకలాపాలకు ఎక్కువ కంపెనీలు ఆసక్తిగా ఉన్న నేపథ్యంలో డిమాండ్‌లో మెరుగుదల ఉంటోందని నివేదిక పేర్కొంటోంది. కమర్షియల్ రియల్టర్ల క్రెడిట్ ప్రొఫైల్స్ తగిన పరపతితో ఈ రెండేళ్లలో ఆరోగ్యంగా కొనసాగుతాయి. హైదరాబాద్ సహా బెంగళూరు, చెన్నై, కోల్‌కత, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో 2022 మార్చి నాటికి 67 కోట్ల చ.అడుగుల గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చింది. సానుకూల అంశాలు.. ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో 45 శాతం వాటా ఉన్న ఐటీ, ఐటీఈఎస్ విభాగంలో కొత్త ఉద్యోగుల చేరిక విషయంలో 2023-24లో సింగిల్ డిజిట్‌లో వృద్ధి నమోదు కానుంది. 30-50 శాతం ఉన్న ఆక్యుపెన్సీ మరింత పెరగనుంది. బీఎఫ్ఎస్ఐ, కన్సల్టింగ్, ఇంజనీరింగ్, ఫార్మా, ఈ-కామర్స్ విభాగాలు నూతనంగా ఆఫీస్ స్పేస్‌ను జతచేయనున్నాయి. ఆసియా దేశాల్లోని పలు నగరాలతో పోలిస్తే భారత్‌లో అద్దె తక్కువ. ముంబైలో అద్దె చదరపు అడుగుకు రూ.130, బెంగళూరు 95, ఢిల్లీ ఎన్‌సీఆర్ 80 ఉంది. షాంఘై రూ.275, సియోల్ 200, మనీలా రూ.150 పలుకుతోంది. సింగపూర్ రూ.650, లండన్ 600,




న్యూయార్క్, టోక్యో చెరి 550, హాంగ్‌కాంగ్ 500, సిడ్నీలో రూ.400 ఉంది.

ప్రీమియం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ (గ్రేడ్-ఏ) విభాగంలో బెంగళూరు కొత్త రికార్డు నమోదు చేసింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 2022 సెప్టెంబర్ నాటికి 1.06 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంతో తొలి స్థానాన్ని కైవసం చేసుకుంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్ సర్వీసుల్లో ఉన్న సీబీఆర్ఈ ఇండియా ప్రకారం.. షాంఘై, బీజింగ్, సియోల్, టోక్యో, సింగపూర్ వంటి 11 ప్రధాన నగరాలను తలదన్ని బెంగళూరు ముందు వరుసలో నిలిచింది. షాంఘై ఒక కోటి, బీజింగ్ 76 లక్షల చ.అడుగుల విస్తీర్ణంతో ఆ తర్వాతి స్థానాలను అందుకున్నాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఫ్లెక్సిబుల్ ఏ గ్రేడ్ ఆఫీస్ స్థలంలో భారతదేశం ముందుంది. 12 నగరాలతో కూడిన జాబితాలో 66 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఢిల్లీ ఎన్‌సీఆర్ అయిదవ స్థానంలో ఉంది. 57 లక్షల చ.అడుగులతో హైదరాబాద్ ఏడవ స్థానం ఆక్రమించింది. ఆసియా పసిఫిక్‌లో ప్రీమియం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ రంగంలో ఈ మూడు నగరాల వాటా ఏకంగా 35 శాతానికి చేరింది. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే గ్రేడ్ ఏ కార్యాలయ భవనాలలో భారత్, సింగపూర్ అత్యధిక ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్థలం కలిగి ఉన్నాయి. మొత్తం ప్రీమియం ఆఫీస్ స్పేస్‌లో 5.5 శాతం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వాటాతో హైదరాబాద్ తొలి స్థానంలో ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహమ్మారి తర్వాత ఫ్లెక్సీ ఆఫీస్ మార్కెట్‌లో భారత్ అత్యధిక వృద్ధిని సాధిస్తోంది. ఆసియా పసిఫిక్‌లో ఫ్లెక్సిబుల్ స్థలం 6 శాతం వార్షిక వృద్ధితో 7.6 కోట్ల చ.అడుగులు ఉంది.





# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC Urban
43 years of Delivering Excellence

12 block vibrant project

3 blocks handover in 2 months

7 blocks are handed over

2 blocks possession in 8 months

Premium towers Blocks 9&10 with 3380sft exclusive 4 BHK towers with CORNER 4 flats per floor with super luxury sit out

**3 BHK -** 1535 sft
**4 BHK -** 2630, 3380 sft

Very few units in few towers available

| | |
|---|---|
| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities |
| Excellent Lobbies Wide Corridors | Clubhouse with Amenities |
| Lush Greens | Spacious Floor Plans |



Low density and justified price is the Project USP
Budget range from 1.35 cr to 2.75 cr (3 & 4 BHK ONLY in the project)

## NCC Park Square

NEAR SWAMY THEATRE, GUNTUR

Only 3 premium units are left
Ready to Move,
in Premium Project
in Guntur




READY TO MOVE-IN

Toll-Free: **767-100-4000**
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 91001 77701, 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961

30 YEARS OF TAKING LIVES FORWARD

Invest in your Hyderabad
The best time is now!

SRI ADITYA
HOMES PRIVATE LIMITED
Taking lives forward!

Dollar to Rupee values are at a historic low and **Hyderabad's residential real estate** is witnessing the highest appreciation across India.

Owing to the global pay parity on rise, more NRIs are now moving back to India, expecting a continuity in lifestyle and amenities.

Interest rates in the US are increasing and are now on part with Indian interest rates. But the rate and pace of appreciation of Indian real estate holdings are far superior than that of the USA.

Where Luxury Turns into An everyday Experience

3BHK Ready-to-move-in Apartments
**@ O.U. Colony, Shaikpet**

**Starting at 1.5 Cr**

6 Towers | 6 Acres | 1770 - 2390 Sft
522 Units | GHMC Approved

ADITYA ATHENA
81519 99639



Come Home To your private Space

An extraordinary enclave of
**23 Limited Edition Villas**

Ensconced in the lap of nature at
**MANCHIREVULA**

ADITYA SANCTUM
89779 19639



The Grand Life Inspired by the Rare breed

An Awe Inspiring Premium 3BHK Gated Community
**@ JUBILEE HILLS**

80 Units only | 1.5 Acre
G+20 Floors | 3299 - 4000 Sq. Ft

LE GRANDIOSE
90109 62255



Office address : # 8-2-332/8/A, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034
www.adityahomes.com

**040-23558673**